సంతకం అంటే చచ్చే భయం నాకు. అసలు భయం కంటే అనుమానం ఎక్కువ అని చెప్పచ్చు. దీనికి కారణం మొదట పెట్టిన సంతకానికి, తర్వాత చేసిన దానికి తేడా ఉంటుందేమోనన్న అనుమానం నన్ను తెగ వేధిస్తుంటుంది. అందుకే సంతకం పెట్టాలి అంటే తెగ హడావుడి పడిపోతాను. అప్పటికీ కనిపించిన కాగితం మీదల్లా సంతకం ప్రాక్టీసుచేస్తూనేఉంటాను. అసలు ప్రభుత్వం సంతకాల విధానాన్ని తీసి వ్రేలి ముద్రల పథకం అమలు జరిపితే బాగుంటుందని నా ఊహ. నా ఈ బలహీనతని ఎవరైనా కనిపెట్టేస్తారేమోనన్న భయం కూడా లేకపోలేదు. అందుకే ఆఫీ

సులో సాధ్యమైనన్ని తక్కువ సంతకాలతో తప్పించుకుంటూ ఉంటాను.

ఆ రోజు అకౌంట్స్ ఫైలు క్లోజ్ చేసి ఆఫీసరుగారికి పంపాను. అరగంటయ్యాక కబురొచ్చింది. ఆఫీసరుగారి రూములోకి వెళ్ళాను. ఆయన నన్ను చూసి "ఈ ఫైలు వెరిఫై చేసినట్లుగా సంతకం పెట్టండి" అంటూ ఫైలు నా చేతికిచ్చారు. నా గుండె గుభిల్లుమంది. నన్నుగమనిస్తున్నారేమోనని మా ఆఫీసర్‌గారి వైపు చూశాను. ఆయన మరో ఫైలు చూడటంలో నిమగ్నమయ్యారు. నెమ్మదిగా సంతకం పూర్తిచేసి ఆయన చేతికిచ్చాను. దాన్ని అందుకుని చూస్తూ, "ఇదేమిటి రామారావుగారూ. నా పేరు సంతకం చేశారు?" అన్నారు. అంతే నా కళ్ళు తిరిగాయి.

ఐన జంటని అంతా ఆనందించారు.

ఏ ముహూర్తంలో చూశాడోగాని దిలీప్ ఆమెను చూసిన దగ్గరనుంచి నిద్రపోలేదు!

ఇంత అపురూప సౌందర్యవతి ప్రకాష్‌కు భార్యగా వుండడం. ఆమె చేసుకున్న మహాపాపమని వాపోయాడు. దీప పొందు పొందడమే ఈ జీవితానికి గొప్ప పరమార్థమని నిశ్చయించుకున్నాడు.

దానికోసం ఆలోచనలు చేశాడు. ఆఆలోచనల ఫలితమే ఓ రోజు ప్రకాష్ ఇంట్లో పరిచయం—

"ఈమె నా భార్య దీప" అంటూ పరిచయం చేశాడు ప్రకాష్.

"నమస్కారం."

పరిచయాలు కలిగాయి.

"మీలాటివారు మా ఇంటికి రావడమే గొప్ప అదృష్టం. నిజంగా ఈ రోజు నాజీవితంలో శుభదినం" అన్నాడు ప్రకాష్.

దిలీప్ నవ్వి వూరుకున్నాడు.

ముగ్గురూ ఏవో కబుర్లు చెప్పుకుంటున్నారు.

ఇంతలో ఎవరో ప్రకాష్ కోసంవచ్చారు.

వొచ్చినాయన వదిలిపెట్టకుండా ప్రకాష్‌ను రమ్మంటూ కూర్చున్నాడు.

"ఇంట్లో అతిథి వున్నారు. రావడం కుదరదు." అన్నాడు ప్రకాష్.

"మీరలా అంటే కుదరదు. చాలా అర్జెంటు. ఒక గంటలో మిమ్మల్ని పంపిస్తాను." అంటూ ప్రాధేయపడుతున్నాడు.

ఈ మాటలు విన్న దిలీప్ అక్కడ వుండడం బావుండదని లేచి—

"మిస్టర్ ప్రకాష్! మరోసారి మనం కలుసుకుందాం వస్తా" అంటూ వెళ్ళబోయాడు.

నిజం చెప్పాలంటే రాత్రికి డిన్నర్ ఏర్పాటు చేశాడు ప్రకాష్. దిలీప్ కోసం. ఇప్పుడు దిలీప్ వెడితే ఎలా?

"క్షమించండి దిలీప్‌గారూ! నేను ఓ గంటలో వస్తాను. ఈలోపు మీరు నా భార్యతో మాట్లాడుతూ వుండండి" అన్నాడు ప్రకాష్.

"నో నో ప్రకాష్. నేను వెళ్ళాలి."

"పరవాలేదండి. అయన తొందరగానే వొస్తాయి. మీకోసమని ప్రత్యేకంగా భోజనాల ఏర్పాటు కూడా చేశాం. వుండండి" అంది దీప.

"అవును సార్! ఎంతో కాలానికి రాకరాక మీరు మా ఇంటి కొచ్చారు. నేను త్వరగానే వొస్తాను. వుండండి." అంటూ చెప్పి ప్రకాష్ బయటకెళ్ళిపోయాడు. వచ్చిన మనిషితో.

ఆ గదిలో ఇద్దరే వున్నారు!

ఏం మాట్లాడాలో, ఎలా మాట్లాడాలో తెలియక ఇద్దరూ మౌనంగానే వుండిపోయారు.

గదిలో వరచుకున్న వెలుతురు దీప అందాన్ని రెట్టింపు చేసింది.

దిలీప్ తలెత్తి దీపకేసి చూశాడు. అదే సమయంలో ఆమె కూడా తలెత్తి దిలీప్‌కేసి చూసింది.

ఇద్దరూ ఒకరినొకరు చూసుకుని సిగ్గుపడ్డారు.

"ఈ అందమైన దీప ఈ ఒక్క రాత్రికి నా సొంతమైతే ఎంత బావుండు!" అని చాలా సార్లు అనుకున్నాడు దిలీప్!

అతను జేబులోంచి సిగరెట్ తీసి లైటర్ కోసం జేబులు వెతుక్కున్నాడు. అది కనిపించకపోవడంతో —

"సారీ! లైటర్ మరిచిపోయాను. అగ్గిపుల్ల వుంటే యిస్తారా?" అన్నాడు.

దీప గబగబా మరో గదిలోకెళ్ళి అగ్గిపెట్టె తీసుకొచ్చి దిలీప్ కిచ్చింది.

అగ్గిపెట్టె తీసుకుటూ వుండగా దీప చేతి వ్రేళ్ళు తగిలి దిలీప్ అదోరకమైన ఆనందం పొంది—

"థాంక్స్" అన్నాడు.

అతని థాంక్స్ కు దీప తలఎత్తి సుతారంగా నవ్వింది.

"మీరు మరోలా భావించనంటే ఒక్కమాట!" అన్నాడు దిలీప్.

"చెప్పండి!"

"ఏం అనుకోరుగదా!"

"అనుకునే మాటైతే మాత్రం వొద్దు!!"

"అలా కాదు. నా మనసులోని మాట చెప్పక తప్పదు!" దిలీప్ అన్నాడు.

మళ్ళీ సుతారంగా నవ్వింది దీప.

"మీరు చాలా అందంగా వుంటారుదీపా! నా దృష్టిలో మీకు ప్రకాష్ ఏ మాత్రం సరిపోలడు. మీలో అద్భుతమైన సౌందర్యం వుంది!"

"మీరిలా మాట్లాడడం బావుండలేదు!"

"అలాకాదు. ఇది నా మనస్సులో మీ పట్ల ఎంతో కాలం నుంచి వున్న అభిమానం"

"ఉండండి ఇప్పుడే వస్తాను" అంటూ దీప లోపలికెళ్ళింది.

ఆమెకు కోపం వచ్చి వెళ్ళిపోయిందేమోనని దిలీప్ కొంచెం కంగారుపడ్డాడు.

దాదాపు పదిహేను నిముషాలు గడిచిన తర్వాత దీప టీ కప్పుతో వచ్చి—

"తీసుకోండి" అంది.

"టీతోనే సరిపెడదామనుకుంటున్నారా?" అన్నాడు దిలీప్ నవ్వుతూ.